3. శిరంబు పాద హస్తముల్
సూచించు దుఃఖ ప్రేమలు
మరెన్నడైన గూడెనా
విషాదప్రేమ లీ గతిన్?

4. ముండ్లన్ దుర్మార్గులల్లిన
కిరీట మేసు కుండినన్
ఈ భూకిరీటములన్నీ
దానం దూగంగఁ జాలు నే?

5. లోకంబు నే నర్పించిన
నయోగ్యమైన యీవి యౌ
వింతైన యేసు ప్రేమకై
నా యావజ్జీవ మిత్తును.

6. రక్షింపఁ బద్ద లోకమా
రక్షింపఁ జావుఁ బొందిన
రక్షకుఁ డేసునిన్ సదా
రావంబుతోడఁ గొల్వుమా

– ఐజక్ వాట్స్

అను: ఎచ్. హెన్రీ డేవిస్

# క్రీస్తు పునరుత్థానము

## 213 క్రీస్తు పునరుత్థాన చరిత్రము

రా – ఆనందభైరవి (చాయ: ఓ మా తండ్రి) తా – ఏక

మరణమున్ జయించి లేచెను – మన ప్రభువు నేఁడు – మహిమ దేహ [1]మొనరఁ దాల్చెను = ధర సమాధి బంధములను – ధన్యముగను త్రెంచి లేచి – కొఱత లన్ని తీర్చి జీవ – వరము లియ్య వసుధపైని ॥మరణమున్॥

1. మరియయును సలోమి మొదలగు – మగువలు సబాతు – మరు దినోదయమునఁ బ్రియ మగు = గురుని దేహమునకుఁ బూయఁ – బరిమళంపుఁ దైలములను – సరగఁ దీసికొని సమాధి – కరుగుదెంచి కనులఁజూడ ॥మరణమున్॥

2. నేఁడు ప్రభుసమాధి ముఖముపై – నున్న రాయి – నెవఁడు దీయు కరుణను మనకై – [2]చేడియ లిట్లనుచు వేగఁ – జేరి యా సమాధి మూఁత వీడి యుంటఁ జూచి మిగుల – విస్మయమ్ము నంది రపుడు ॥మరణమున్॥

3. వారు తెల్ల నిలువుటంగీతో గూర్చున్న పడుచు – వానిఁ జూచి మిగుల భయముతోఁ = జేరరాక నిలిచియున్న వారి నతడుగాంచి యమ్మ – లార భయపడకు డటంచు – [3]నూరడించె నుచితముగను ॥మరణమున్॥

[1]చక్కగ. [2]స్త్రీలు. [3]ఆదరించెను.



4. కొరత పైని మరణ మొందిన – నజరేయుఁ డేసు – కొరకు మిగుల వెదకు చుండిన = [1]తరుణులార మీ ప్రభుండు – తిరిగి బ్రతికె నిక్క మిద్ది – సరగపేతు రాది శిష్య – సమితితోడఁ జెప్పుడనియె ॥మరణము॥

5. మానితముగ మీకిటు ముందు – ప్రభు వనిన యట్లు – కానఁబడును గలిలైయ మందుఁ = గాన వెళ్లుఁడంచు భాసి – తానరుండు పల్క వినుచు – దీన జనులు జడిసి మిగుల – దిగులు నొంది వణకి రపుడు ॥మరణమున్॥

6. మొదట మగ్దలేనే మరియకుఁ – గనఁబడె నటంచు – సుదతి దెల్పె శిష్య వరులకు = కొదువలేని సంతసమునఁ – గోర్కె దీరఁ బ్రభునిఁ జూడఁ – బదిలమైన యత్నములకుఁ – బరఁగఁ జేసి చూచి రపుడు ॥మరణమున్॥

7. అంతఃశత్రు వైన మరణమును – ప్రభువు గెల్చె – సంతసించి సన్నుతింతము = వంత లేల భక్తులార – వాస్తవముగ మనల నిటుల – నంత్య దినము నందు లేపు – నమల దేహముల నొసంగు ॥మరణమున్॥

– మురారి దావీదు

## 214 పునరుత్థాన విజయము

రా – శంకరాభరణము తా – ఆది

రండు విశ్వాసులారా – రండు విజయము సూచించు – చుండెడు సంతోషంబును గల్గి – మెండుగ నెత్తుడి రాగముల్ = నిండొ హర్షము మనకు – నియమించె దేవుఁడు – విజయం, విజయం, విజయం, విజయం ॥విజయం॥

1. నేటి సమయ మన్ని యాత్మలకును – నీ టగు వసంత ఋతువగును – వాటముగఁ జెరసాలను గెలిచె – వరుసగ మూన్నాళ్ నిద్రించి = సూటిగ లేచెన్ – యేసు – సూర్యుని వలెన్ ॥విజయం॥

2. కన్ను కన్నుకానని చీఁకటి – కాలము క్రీస్తుని కాంతిచే – నిన్నాళ్లకు శీఘ్రముగఁ బోవు – చున్నది – శ్రీ యేసుని = కెన్నాళ్ల కాగని – మన – సన్నుతుల్ భువిన్ ॥విజయం॥

3. బలమగు మరణ ద్వారబంధ – ములు నిన్ బట్టకపోయెను – వెలుతురు లేని సమాధి గుమ్మ – ములు నిన్నాపక పోయెను = గెలువ వాయెను – కా – వలియు ముద్రయు ॥విజయం॥

[1]స్త్రీలారా.